రామనాథానికి మండలి చైర్మన్ గుత్తా నివాళి

పీఏపల్లి లో రామనాథం మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 8 : మండలకేంద్రానికి ప్రముఖ వ్యాపారి పానుగంటి రామనాథం ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సోమవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. టీడీపీలో ఆయనతో ఉన్న సానిహిత్యాన్ని గుర్తుచేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి, గుర్రంపోడ్ ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వల్లపు రెడ్డి, మాజీ ఎంపీపీ తేరా సత్యనారాయణ రెడ్డి, పాల్వాయి రంగారెడ్డి ఉన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి చూపాలి

- ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

కొండమల్లేపల్లిలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 8 : యువత చెడు వ్యసనాల వైపు మళ్లకుండా క్రీడలపై ఆసక్తి చూపాలని, క్రీడలతో మానసిక, శారీరక ఉత్తేజం కలుగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. మైనార్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లిలోని క్రీడ ప్రాంగణంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్ ఉంటుందనిఅన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణూధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఏ సీరాజ్‌ఖాన్, ఉట్కూరి వేమన్‌రెడ్డి, రమావత్ జగన్ నాయక్, గంధం సురేశ్, పెద్దశెట్టి సుధాకర్, యేకుల సురేశ్, పెద్దశెట్టి సత్యం, ఎంఏ ఖైసర్‌ఖాన్, కుంభం శ్రీనివాస్‌గౌడ్, జానీ, హబీబ్, జమాల్ పాల్గొన్నారు.

పురస్కారాలు ప్రతిభకు తార్కాణం

- సుంకరి ఫౌండేషన్ చైర్మన్ మల్లేశ్‌గౌడ్

సీనియర్ సిటిజన్ కందిమట్టపల్లిని సన్మానిస్తున్న సుంకరి ఫౌండేషన్ చైర్మన్ సుంకరి మల్లేశ్‌గౌడ్, కవి వేణుసంకోజు

రామగిరి, ఏప్రిల్ 8: సమాజంలో వివిధ రంగాల్లో సేవ చేసేవారికి లభించే పురస్కారాలు ప్రతిభకు తార్కాణమని సుంకరి ఫౌండేషన్ చైర్మన్ సుంకరి మల్లేశ్‌గౌడ్ అన్నారు. శ్రీ క్రోధినామ సంవత్సరం పురస్కరించుకుని సుంకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురు కవులు, రచయితలకు సోమవారం నల్లగొండలోని తన నివాసంలో ఉగాది పురస్కారాలను అందించారు. ప్రముఖ కవి, దాశరథి అవార్డు గ్రహీత వేణు సంకోజుతోపాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారిని సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలి

- ఎంపీడీఓ శేషగిరి శర్మ

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 8 : మండలంలోని 75 పాఠశాలల పునరుద్ధరణ పనులు వేసవిలో పూర్తి చేయాలని ఎంపీడీఓ శేషగిరి శర్మ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంఈఓ మాలోతు బాలాజీ నాయక్, పంచాయతీరాజ్ ఏఈ చిల్లంచర్ల ఆదినారాయణతో కలిసి పాఠశాలల్లో మరమ్మతు, పునర్నిర్మాణ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా చేపట్టబోయే పనులను గురించి వారిని అడిగి తెలుసుకొన్నారు. పాఠశాలల నిర్మాణం పనులను ఆయా ఆవాస ప్రాంతాల్లో సీనియర్ సంఘ బంధం అధ్యక్షురాలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలుగా నామినేట్ చేయబడ్డారని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సభ్యుడు కన్వీనర్‌గా వ్యవహరిస్తాడని పేర్కొన్నాడు. ప్రతి తరగతి నుంచి ముగ్గురు తల్లులతో కమిటీ ఏర్పాటు చేసి కమిటీ తీర్మాణంలో పనులను చేపట్టే కాంట్రాక్టర్‌ను గుర్తిస్తారని తెలిపారు. 75 పాఠశాలల్లో మంచి నీటి వసతి, మేజరు, మైనరు రిపేర్లు ,టాయిలెట్స్ రిపేర్లు, నూతన మరుగు దొడ్ల నిర్మాణం, విద్యుత్ సప్లయ్ పునరుద్ధరణ పనులు చేపట్టడానికి రూ.2.75 కోట్లు అంచనా రూపొందించామని,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా పనులు చేపట్టాలని కోరారు. పాఠశాలల పున: ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి

- నార్కట్‌పల్లి మండల సమావేశంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి

నార్కట్‌పల్లి : సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 8 : మండలంలోని ప్రత్యేకాధికారులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రతిరోజు గ్రామాల్లో పర్యటిస్తే సమస్యలపై అవగాహన కలుగుతుందని, సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నార్కట్‌పల్లి పట్టణ మేజర్ గ్రామ పంచాయతీ బిల్లులు మూడేండ్లకోకసారి పెడుతున్నారని ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య ఆ విషయంపై చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకురాగా ఒకేసారి మూడేండ్ల బిల్లులు పెట్టొద్దని సూచించారు. వైఎస్ఆర్ కాలనీలో ప్రభుత్వ ప్లాట్లు అన్యాక్రాంతం అవుతున్నాయని, పట్టణంలో విద్యుత్ కొరత ఎక్కువగా ఉందని ముత్తయ్య తెలుపడంతో సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీఓ ఉమేశ్, తాసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- డీఆర్డీఏ పీడీ నాగిరెడ్డి

చిన్నసూరారం ఐకేపీ కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఆర్డీఓ నాగిరెడ్డి

నల్లగొండ రూరల్,ఏప్రిల్ 8: ధాన్యం కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఓ నాగిరెడ్డి హెచ్చరించారు. మండలంలోని చిన్న సూరారం ,పెద్ద సూరారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాలను సోమవారం ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అదే విధంగా వేయింగ్ బస్తాలు , ట్యాబ్ ఎంట్రీలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఆయన వెంట డీపీఎం రామలింగయ్య, ఏపీఎం వినోద, సీసీ గీత,నర్సింహ, ఆంజయ్య, శారద, సెంటర్ నిర్వాహకులు ,రైతులు ఉన్నారు.

రామలింగేశ్వరుడికి లక్ష పుష్పార్చన

స్వామి వారికి లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 8 : అమావాస్య సందర్భంగా మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. సోమవారం అమావాస్య కావడంతో దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చిన భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు ఆలయ ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈఓ నవీన్ కుమార్ భక్తులకు మౌలిక వసతులు కల్పించారు.

ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు

కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న వైద్యురాలు స్టెఫీ

తిరుమలగిరి(సాగర్), ఏప్రిల్ 8: మండలంలోని చింతలపాలెం గ్రామానికి 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్ద చెరువులో పని చేస్తున్న సుమారు 101 ఉపాధి హామీ కూలీలకు పల్లె దవాఖాన వైద్యురాలు స్టెఫీ సోమవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో కూలీలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, పనిచేసే వద్ద కూలీలు చల్లని మంచి నీటిలో ఓఆర్ఎస్ కలుపుకోని తాగాలన్నారు. ఏఎన్ఎం ప్రమీల, ఆశా వర్కర్లు, ఎఫ్‌ఎల్ మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ చైర్లు పంపిణీ

విద్యార్థులకు స్టడీ చైర్స్ అందించిన విద్యా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

త్రిపురారం, ఏప్రిల్ 8: విద్యా ఛారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సోమవారం స్టడీ చైర్స్, ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి దగ్గర చదువుకునేందుకు స్టడీ చైర్లు అందించినట్లు తెలిపారు. ట్రస్ట్ సభ్యులు రమేశ్, హెచ్ఎం సైదిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగదు స్వాధీనం

చిట్యాల, ఏప్రిల్ 8 : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి రుజువులు లేకుండా తీసుకెళ్తున్న రూ. 2,80,000ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ సైదబాబు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం వట్టిమర్తి స్టేజీ వద్ద తనిఖీ చేస్తున్న సిబ్బంది, ఎస్ఎస్‌టీ టీం(స్టాటిక్ సర్వేలెన్స్ టీం) సభ్యులతో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా నిబంధనల కన్నా ఎక్కువ నగదును తీసుకెళ్తున్న వారి వద్ద నుంచి రూ. 2.80 లక్షలను స్వాధీనం చేస్తున్నట్లు వివరించారు. అట్టి డబ్బులను జిల్లా ట్రెజరీకి పంపించినట్లు తెలిపారు.

నగదును స్వాధీనం చేసుకుంటున్న ఎస్ఐ సైదాబాబు

బస్టాండ్‌లో అన్న వితరణ చేస్తున్న క్లబ్ సభ్యులు

ఆర్టీసీలో అన్నదానం

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్ 8 : అమావాస్య సందర్భంగా వాసవీ వనిత , కుసుమాంబ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ ఇన్‌చార్జి పీఆర్వో రాయపూడి భవాని, రీజియన్ చైర్మన్ వీరెల్లి పద్మావతి పాల్గొని అన్నదాన వితరణ చేశారు.అన్నదాన ప్రసాద దాతలుగా వ్యవహరించిన వీరేల్లి స్రవంత్, స్రవంతి తల్లం యశ్, అరవింద్, స్నేహ దంపతులను ఈసందర్భంగా అభినందించారు.కార్యక్రమంలో వాసవీ, వనిత, కుసుమాంబ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న ఫర్టిలైజర్స్ యూనియన్ సభ్యులు

మాడ్గులపల్లి, ఏప్రిల్ 8: మండలంలోని ఇందుగుల గ్రామానికి చెందిన ఫర్టిలైజర్ డీలర్ తోట శ్రీను ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందాడు. ఫర్టిలైజర్స్ యూనియన్ సభ్యులు సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.40 వేలు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మీలా రాంబాబు, కార్యదర్శి కట్టా సిద్దార్థరెడ్డి, గౌరవ అధ్యక్షుడు నాతాల రాంరెడ్డి, ఏఓ సైదానాయక్, డీలర్లు భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, నాగేశ్వర్ రావు, సైదిరెడ్డి, గురవయ్య, దయాకర్, రాములు పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

నందికొండ, ఏప్రిల్ 8: రంజాన్ పురస్కరించుకొని యూనిటీ ఆఫ్ ఉమ్మహ్ ఆధ్వర్యంలో ముస్లింలు కమలా నెహ్రూ ఏరియా దవాఖానలో రోగులకు పండ్లను సోమవారం పంపి ణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ చక్రవర్తి, హషీజ్ అబ్దుల్ హవేద్, సుభానీ, షబ్బీర్, ముజ్జు, నసీర్, ఖాజా, షరీఫ్, జమీర్, అదిల్, సయ్యద్, నసీరుద్దీన్ పాల్గొన్నారు.

సాందీపని పాఠశాలలో ఉగాది సంబురాలు

కట్టంగూర్, ఏప్రిల్ 8 : మండల కేంద్రం లోని సాందీపని పాఠశాలలో సోమవారం ముందస్తుగా ఉగాది సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను మామిడి ఆకులతో అలకంరించి, షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారు చేసి తాగారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొగుల రాములు ఉగాది పండుగ విశిష్టితను విద్యార్థులకు వివరించారు, కార్యక్రమంలో ఉపాధ్యాయులు గట్టిగోర్ల యాదగిరి, నిమ్మనగోటి వెంకటప్రసాద్, మాండ్ర సంపత్, నాగమణి, పద్మ, రేణుక, స్వప్న, మంగ, లావణ్య, లక్ష్మి, ఆకాంక్ష, విద్యార్థులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి'

క్యామ మల్లేశ్‌ను కలిసిన ఎంపీటీసీలు

చిట్యాల, ఏప్రిల్ 8 : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకర్గంలో బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య అన్నారు. మండలంలోని ఎంపీటీసీలు సోమవారం హైదరాబాద్‌లో క్యామ మల్లేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు దేవరపల్లి సత్తిరెడ్డి , గొలనుకొండ దశరథ, కోఆప్షన్ సభ్యుడు మోసిన్, మాజీ సర్పంచులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొలను వెంకటేష్, మర్ల రాంరెడ్డి, ముద్దసాని రమణారెడ్డి, ఏళ్ల సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీలు దేవరపల్లి సత్తిరెడ్డి, ఉయ్యాల లింగయ్య, పులిమామిడి శ్రీనివాసరెడ్డి, పాకాల నర్సింహ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి ఆర్థిక సాయం

ఆండాలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సైదులు

కట్టంగూర్, ఏప్రిల్ 8 : మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన రాధారపు అండాలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ద్వారావిషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ యాదవ్ రూ.10 వేలు పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులుకు పంపించారు.ఆ నగదును సోమవారం చైర్మన్ సైదులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బెల్లి మహాలక్ష్మీ సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు నల్లగొండ సైదులు, బొడ్డుపల్లి హనుమయ్య, సాయిలు, సతీశ్, రాజు, వెంకన్న, హరి పాల్గొన్నారు.

తాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

- కనగల్ మండల సమావేశంలో ఎంపీపీ కరీంపాషా

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కరీంపాషా

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 8 : వేసవిని దృష్టిలో ఉంచుకోని గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కనగల్ ఎంపీపీ కరీంపాషా సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి సభ్యులు తీసుకువచ్చారు. సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు చర్చలు చేపట్టాలని కోరారు. ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలోరైతులకు ఇబ్బంది ఏర్పడకుండా ఐకేపీల్లో పోసిన ధాన్యాన్ని వీలైనంత త్వరలో కాంటలు వేసి కొనుగోలు చేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ఉపాధి హామీ కింద చెరువుల పూడికతీత పనులు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీలకు ఎండ నుంచి ఉపశమనం కలిగేందుకు వారికి నీటిని అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. విద్యుత్ అధికారులు మాట్లాడుతూ మండలంలోని మంచినీళ్ల బావి గ్రామంలో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి రూ. 50 లక్షల నిధులతో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసినట్లు చెప్పారు. మండలంలో 7.198 మంది లబ్ధిదారులకు ఉచిత కరెంట్ అందుతుందన్నారు. ఎంపీడీఓ రామయ్య మాట్లాడుతూ సమావేశంలో అధికారులందరికీ సమాచారం పంపిన పలువురు రాకపోవడంతో వారికి నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో తాసీల్దార్ పద్మ, ఎంపీఓ సుమలత ,ఎంఈఓ రాములు, ఏపీఎం హరి, ఏపీఓ సుధాకర్, ఏఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

కేటీపీఎస్‌ను సందర్శించిన మినా కళాశాల విద్యార్థినులు

కొత్తగూడెం థర్మల్ విద్యుత్ ఉత్పాదక కేంద్రం వద్ద మినా కళాశాల విద్యార్థినులు.

మిర్యాలగూడ, ఏప్రిల్ 8: పట్టణంలోని మినా మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్ విద్యార్థినులు జేఎన్‌టీయూహెచ్ పాఠ్య ప్రణాళికలో భాగంగా కొత్తగూడెం థర్మల్ విద్యుత్ (కేటీపీఎస్) ఉత్పాదక కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా టీఎస్ జెన్‌కో సారథ్యంలో పని చేస్తున్న ఈ ఉత్పాదక కేంద్రం నిర్మాణం, వివిధ యంత్రాల పనితీరు, విద్యుత్ ఉత్పత్తి స్టోరేజ్ డివైసెస్, ఆర్మేచర్, పులింగ్‌ను పరిశీలించారు. కళాశాల డైరెక్టర్ షహలాబుతుల్ బ్రాంచ్ విభాగాధిపతి పూజ, టాస్క్ కోఆర్డినేటర్ ఫయాజ్, సురేశ్, వెంకటరమణ, భాస్కర్, శాంతి పాల్గొన్నారు.

క్రోధినామ సంవత్సరంలో పాలన మందగింపు

- శతాబ్ది పంచాంగకర్త పెండ్యాల హనుమంతరావు

మాట్లాడుతున్న పెండ్యాల హనుమంతరావు

మిర్యాలగూడ, ఏప్రిల్ 8: తెలుగు సంవత్సరాది శ్రీ క్రోధినామ సంవత్సరంలో మంత్రి– శని అయినందున పాలన మందగిస్తుంది, రాజకీయ వైరుధ్యాలు పెరుగుతాయని వర్షాలు తక్కువగా కురుస్తాయని, పంటలు తక్కువగా పండుతాయని శతాబ్ది పంచాంగకర్త, సిద్ధాంతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నంది అవార్డు గ్రహీత పెండ్యాల హనుమంతరావు తెలిపారు. మిర్యాలగూడలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీక్రోధి నామ సంవత్సరంలో రాజు–కుజుడు, మంత్రి– శని, సేనాధిపతి– శుక్రుడు, సస్యాధిపతి–కుజుడు, ధాన్యాధిపతి–రవి, ఆర్ఘాధిపతి– శుక్రుడు, మేఘాధిపతి– శుక్రుడు, రసాధిపతి– గురుడు, నీరసాధిపతి– కుజుడు, చంద్ర– బుధులకు ఈ ఏడాది ఏ ఆధిపత్యం రాలేదని వివరించారు. రాష్ట్రంలో పరిపాలన సక్రమంగా సాగడంలో అవరోధాలు కలిగే పరిస్థితి ఉందని, సుభిక్షంగా ప్రజారంజకంగా పాలన సాగదని వివరించారు. కుజుడు రాజు అయినందున నాయకులు అధిక విరోధ భావాన్ని కలిగి ఉంటారని తెలిపారు. దైవజ్ఞుడు శుక్రుడు అయినందున సనాతన ధర్మాలు అభివృద్ధి అవుతాయని, దేవాధిపతి అంగారకుడు అయినందున పురోహిత వర్గాల్లో అశాంతి, కలహాలు, దేవాదాయశాఖలో అవినీతి ఆరోపణలు, ఆలయాల అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రజలు, రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని వివరించారు.

టీజీఓ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ఇఫ్తార్‌విందులో మాట్లాడుతున్న టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు

రామగిరి, ఏప్రిల్ 8: రంజాన్‌ను పురస్కరించుకుని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నల్లగొండలోని ఎస్‌బీఆర్ గార్డెన్స్‌లో సోమవారం రాత్రి ముస్లింలకు ఉద్యోగులు ఇఫ్తార్ విందు ఇచ్చారు.కార్యక్రమానికి టీజీఓ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఎలుగి శ్రీనివాసరావు, ఎ.సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, టీజీఓ నాయకులు ఇస్మాయిల్, సుంకరి రాజారాం, కిరణ్‌కుమార్, డాక్టర్ ఎ.దుర్గాప్రసాద్, దీపరెడ్డి, మూర్తి పాల్గొన్నారు.